వైభవపేతంగా స్వామివారి ధ్వజావరోహణం



విశాలాంధ్ర - కవిటీ : ఉద్దాన ప్రాంత వాసుల ఆరాధ్య దైవం అయిన బెజ్జిపుట్టుగ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారి డోలోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వ హిస్తున్నారు. ఆదివారం తో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారి ఆలయంలో ద్వితీయ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు అయిన ఆదివారం సింహాచల ఆగమ పాఠశాల వేద పండితులు ముప్పిరాల నారా యణ మూర్తి శిష్య బృందం చే అవబృది ఉత్సవం, చక్రస్నానం, ధ్వజావరోహణం, మహా పూరాహుతి, మహా నివేదన, మంగళ శాసనం కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్తలు పి.కృష్ణారావు, పి.రాం బాబు, పి.విజయకృష్ణ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మజ్జి - గౌతు కుటుంబల మధ్య రాజకీయ వైరం

ఎన్ని పార్టీలు బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి త్రినాద్‌బాబు

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజకవర్గంలో మజ్జి... గౌతు కుటుంబాల మధ్య తరతరాలుగా రాజకీయ వైరం నడుస్తునే ఉందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పలాస నియోజకవర్గంలో ఎన్ని పార్టీలు బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన విజయం తథ్యమని పలాస కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మజ్జి త్రినాదబాబు జోస్యం చెప్పారు. ఆదివారం స్థానిక టికెఆర్ కళ్యాణ్ మండపంలో డాక్టర్ జీవితేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన మజ్జి ఆత్మీయ సమ్మేళన సభలో త్రినాదబాబు మాట్లాడుతూ తన తండ్రి మజ్జి తులసీదాస్ ఎంతో మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులతో పని చేసి మంత్రిగా ఎమ్మెల్యేగా ఈ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజా సేవలోనే తరించారన్నారు. కార్యకర్తలను ఎటువంటి కష్ట మొచ్చినా తక్షణమే అక్కడకు చేరి ఆదుకునేవారు. ఆయన సిద్దాంతాల్లో తాను నడవడం జరుగుతుందని, తమకు అందరు సమానమేనని, నిరుద్యోగులు ఎందరికో ఇప్పటికు ఉపాధి కల్పించడం జరిగిందని, తనను గెలిపిస్తే ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ రంగంలో దిగుబడి పెరిగి పంటలకు గిట్టుబాటు ధర కల్పించవల్సిన అవసరముందన్నారు. ఇతర ప్రాంతాల్లో వ్యవసాయం చేస్తున్న వారు ఎంతో మంది ధనికులుగా మారారని, మన ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్న వారు ఆకాశం వైపు చూస్తూ ఆ రంగాన్నే విడిచి పెట్టడం బాధాకరమని, ఆ పద్దతి మారాలన్నారు. కార్యక్రమంలో బేసి శ్యామసుందర్, పైడి పట్టాభి, హైమారావు చౌదరి, మాదిన రామారావు, బమ్మిడి ఎర్రయ్య, కె.పి రామన్న, బమ్మిడి నాగేశ్వరరావు, సాలిన జోగారావు, ఢిల్లీశ్వరరావు, మార్పు మన్మధరావు, చలపతిరావులు పాల్గొన్నారు.

రక్తదాతలే నిజమైన హీరోలు : తైక్వాండో శ్రీను

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రక్తదాతలే నిజమైన హీరోలని అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను అన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఇతర ప్రాణాలను కాపాడవచ్చున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం జిల్లా రామ్ చరణ్ యువశక్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా ఆదివారం ఎన్ జిఓ హోంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామినాయుడు,రామ్ చరణ్ యువశక్తి రాష్ట్ర అధ్యక్షులు శివ చెర్రి ఇచ్చిన పిలుపు మేరకు ఏర్పాటు చేసిన ఈ శిభిరాన్ని అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను, ఉత్తరాంధ్ర కార్యదర్శి వైశ్యరాజు మోహన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తైక్వాండో శ్రీను మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన రామ్ చరణ్ అభిమానులను అభినందించారు. మెగా ఫ్యామిలీ అభిమానులు సేవా కార్యక్రమాల నిర్వహణలో ఎప్పుడు ముందు ఉంటారన్నారు. రామ్ చరణ్ అభిమానులు వారం రోజుల పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్ లో కూడా సామాజిక సేవా కార్యక్రమాలలో విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రామ్ చరణ్ యువశక్తి శ్రీకాకుళం జిల్లా ప్రతినిధులను తైక్వాండో శ్రీను అభినందించారు. శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ మణికంఠ ఆధ్వర్యంలో సిబ్బంది రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ యువశక్తి సభ్యులు మజ్జి గౌతమ్, సిద్ధూ, కళ్యాణ్, బాలాజీ, గణసాయి, మదన్, గోవింద్, హేమంత్ రెడ్డి, దినేష్, విజయ్ లతో పాటు అల్లు అర్జున్ యువత అధ్యక్షులు నవీన్, తాళాడ శేఖర్, కెల్ల గిరి, భాను, పవన్ కళ్యాణ్ అభిమాన సంఘ ప్రతినిధులు గొర్లె కిరణ్, సంతోష్, కిరణ్ రెడ్డి, విజయ్, పెయ్యిల చంటి, సాయి దుర్గ తేజ్ అభిమానం సంఘం అధ్యక్షుడు జోగిపాటి వంశీ, వరుణ్ తేజ్ అభిమాన సంఘం అధ్యక్షుడు శీర రాజు,మురళీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర - పోలాకి : విద్యుత్తు మెరుగైన సౌకర్యం కోసం పిటీఆర్ ఏర్పాటు చేయుట వలన నేడు మండలంలో పలు గ్రామాలకు విద్యుత్తు అంతరాయం కలుగు తున్నట్లు ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. టెక్కలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి ఆదేశాల ప్రకారం పనులు నిమిత్తం అంతరాయం కలుగుతుందని తెలిపారు. విద్యుత్తు అంతరాయం కోసం ప్రకటన విడుదల చేశారు. మండలంలో గల పిన్నింటిపేట సబ్ స్టేషన్ లో కొత్తగా అడిషనల్ పీటీఆర్ పెట్టుటకు వర్క్ జరుగుతుందని తెలిపారు. కావున సబ్ స్టేషన్ పరిధిలోగల అన్ని గ్రామాలకు తేదీ, 25.03.2024, సోమవారం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు తెలిపారు. గుప్పెడు పేట, గుల్లవానిపేట , జోగంపేట, కంబలవనిపేట, పరపతివనిపేట మిరియపల్లి, వనవిష్ణుపురం, వొంటిల్లు పేట, రేగుపాడు, బర్జిపాడు, రెహ్మన్పురం, కోడూరు, మగతపాడు రాజపురం శివరంపురం, బొద్దం, జీకే వరం, బెలమర, ప్రియగ్రహారం, పాలవలస, వెంకట రత్నం పేట, సుసరం, గతలవాలస, దువ్వ వలస, వీరయ్య పేట, గతలవలస, జాన్నయ్యపేట, కకినడపేట, డీల్ పురం, సతరావు పేట, కొత్తరేవు, అక్కు వరం, కోవిరిపేట, సొందిపేట, పిన్నింటి పేట టౌను, అప్పారావు పేట, చిన్న కోడూరు, బెలమర జంక్షన్ ఒంటి గ్రామాలకు అంతరాయం కలుగు తుందని తెలిపారు. పరిధి లోగల వ్యవసాయ కనెక్షన్ లకు, ఆక్వా సర్వీస్‌లకు.. తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున ప్రజలు సహకరించాలని కోరారు.

ఎచ్చెర్ల సీటు పొత్తుల్లో భాగంగా కళాకే కేటాయించాలి

విశాలాంధ్ర - ఎచ్చేర్ల : నియోజకవర్గం వేరే పార్టీకి అవకాశం ఇవ్వకుండా పార్టీ టికెట్ కిమిడి కళా వెంకటరావుకే కేటాయించాలని ఆ పార్టీ నేతలు కోరారు ఎచ్చెర్ల లోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు పార్టీ సీనియర్ నేతగా గుర్తింపు ఉన్న కళా వెంకట్రావుకు టికెట్ ని కేటాయిస్తే 30 వేల మెజారిటీతో గెలిపిస్తామన్నారు ఇదేం కర్మ బాబు షూరిటీ శంఖారావం తదితర కార్యక్రమాలను గ్రామ రమాన నిర్వహించి పార్టీని పటిష్ట పరిచామన్నారు పార్టీ విడుదల చేసిన మూడు జాబితాలో కూడా కళా వెంకట్రావు పేరు ప్రకటించకుండా పొత్తుల్లో వేరే పార్టీకి కేటాయించాలని చూడడం సరికాదన్నారు కళా వెంకటరావు సీనియార్టీ సీనిసియార్టీని గుర్తించాలన్నారు కళాకు టికెట్ కేటాయించకపోవడంతో పార్టీ క్యాడర్ తీవ్ర మనస్థాపానికి గురైందని పేర్కొన్నారు ఆ పార్టీ గుర్తును ప్రజల్లోకి తీసుకు వెళ్లడం కష్టమన్నారు చంద్రబాబు నాయకత్వంలో ఈ రాష్ట్రానికి మేలు జరుగుతుందని నియోజకవర్గ ఇన్చార్జి కళా వెంకట్రావు ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి క్యాడర్ అంత సమిష్టిగా కృషి చేశామన్నారు కళాకు సీటు కేటాయించే విషయంలో పార్టీ అధిష్టానం ఆలోచించడం బాధాకరమన్నారు సామ్యుడు వివాద రహితుడైన కళాను అత్యధిక మెజారిటీని గెలిపించేందుకు అంతా సన్నద్దమవుతున్న సమయంలో టికెట్ కేటాయింపు విషయములో పార్టీ అధిష్టానం పునః ఆలోచన చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెందు మల్లేశ్వరరావు పార్టీ నేతలు అన్నేపు భువనేశ్వర్రావు, పైడి ముఖలింగం, సంధ్య గజపతి బచ్చు కోటిరెడ్డి గట్టెం శివరాం, రుప్ప రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌదరి సేవలు అమూల్యం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఏపీఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చౌదరి పురుషోత్తమ నాయుడు ఎన్నిక కావడం గొప్ప విషయం అని శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ ఆపద్దర్మ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు, ఏపీ బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఆగూరు ఉమా మహేశ్వర రావు, ఏపీ బీసీ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు, జై భారత్ నేషనల్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్, అధికార ప్రతినిధి చౌదరి లక్ష్మణరావు, న్యాయవాదులు బీవీ రమణ, పైడి జోగారావు కొనియాడారు. ఆదివారం వారు ఇటీవల ఏపీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన చౌదరి పురుషోత్తమ నాయుడును శ్రీకాకుళంలో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలపై పురుషోత్తమ నాయుడు పోరాటం చేశారన్నారు.

వైసీపీలోకి చేరిన టీడీపీ సానుభూతిపరులు

కృష్ణదాస్‌కు మద్ధతు పలికిన పచోరీ కాలనీ మహిళలు

విశాలాంధ్ర - నరసన్నపేట : రానున్న శాశనసభ ఎన్నికల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణ దాస్‌ను గెలిపించు కుంటామని పట్టణంలో పచోరీ కాలనీ మహిళలు తెలిపారు. ఆదివారం పచోరీ కాలనీకి చెందిన పలువురు మహిళలు పోలాకి మండలం మబగాం గ్రామంలో కృష్ణదాస్ స్వగృహానికి వెళ్ళి, తమ మద్దతు ప్రకటించారు. ఈ సంధర్భంగా వారు కృష్ణదాస్‌తో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో మాకు మేలు జరిగిందని, ఇళ్ళ పట్టాలు పొందామని, పలు సంక్షేమ పథకాలు అందుకుంటున్నామని, మాకు, మా కుటుంబాలకు మేలు చేసిన జగనన్నను, దాసన్నను మళ్ళీ గెలిపించుకుంటామని అన్నారు. ఈ సంధర్భంగా వైసిపిలోకి చేరిన మహిళలకు పార్టీ సిఈసి సభ్యురాలు, ధర్మాన పద్మప్రియ వైసిపి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు, దండి జయప్రకాష్, దంత సుధారాణి, కరపాటి ఈశ్వరరావు, శివ పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చెందాలంటే వైసీపీని గెలిపించాలి

విశాలాంధ్ర - కాశీబుగ్గ : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ వైసీపీ పార్టీని గెలిపించాలని 20వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి అంబటి ఆనందరావు అన్నారు. ఆదివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ శివాజీ నగర్‌లో ఇంటింటికి వైసీపీ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పలాస ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఎం.పి అభ్యర్థి పేరాడ తిలక్‌లను గెలిపించి జగనన్నకు కానుకగా అందించాలన్నారు. కార్యక్రమంలో సనపల సింహాచలం, బడగల బాలచంద్రుడు, జె.సి.ఎస్. కన్వీనరు, బల్ల శ్రీనివాస్, శిష్టు గోపి, కోఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్, గజ్జి బాలయ్య, మద్దు కామేష్‌లు పాల్గొన్నారు.

ముగిసిన ప్రత్యేక సేవా శిబిరాలు

విశాలాంధ్ర - మందస : మండలంలో బంజీరుకేశుపురం, చిన్నకేశు పురం గ్రామాల్లో ఈ నెల 18 నుంచి శాతవాహన జూనియర్, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరాలు ఆదివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ల చేసిన సేవా కార్యక్రమాలు అభినందనీయమని, విద్యార్థులు భవిష్యత్‌లో మరెన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం పి.వోలు బి.శాంతారావు, ఎన్.రామ కుమార్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ఎం.హరిక్రిష్ణ, ఎం.రామ కృష్ణ, ఎం.కృష్ణారావు, ఆర్.రమణమూర్తి, ఎం.క్రాంతికుమార్, ఎం.రాజేశ్వరి, ఎం.భీమారావు, ఎం.తాతారావు, జి.త్రినాద్, వివేకానంద్‌లు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ ఫుడ్ తయారీలో అవగాహన అవసరం

విశాలాంధ్ర - పొందూరు : తక్కువ ధరలతో రుచికరమైన మంచి న్యూట్రిషన్ ఫుడ్‌ను అందించి, పిల్లలకు కృత్యాదార బోధన అభినయ గేయాలు అభ్య సించాలని బెజ్జిపురం యూత్ క్లబ్, ఇండియన్ రిటరసీ ప్రాజెక్ట్ సౌజన్యంతో నిర్వహించిన స్కూల్ రెడీనెస్ బాల్ వికాస్ ప్రోగ్రాం లో సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం ప్రసాద రావు పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి సహాయకులు తక్కువ ధరలతో మంచి ఫుడ్డును అందించే విధంగా తయారు చేసే విధానాన్ని క్లుప్తంగా వివరిస్తూ శిక్షణ అందించారు. అంగన్వాడీ పిల్లలకు ఆటపాటలతో పాటు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎచ్చెర్ల సిడిపిఓ పాపి నాయుడు మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న జి.సిగడం పొందూరు ఎచ్చెర్ల మండలాల పూర్వ ప్రాథమిక అంగన్వాడీ సహా యకులు తక్కువ ఖర్చుతో విలువుల గల ఆహారం తయారు చేసే విధానం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ టి లక్ష్మి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి మాధవి, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ కాళ్ల శ్రావణి, వై. శంకర్, ఎండి ఎల్ ఎస్ ఫెసిలిటీర్స్ మహేర్, వాణి అప్పలనాయుడులతో పాటు సింస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే యువతకు ఉద్యోగ భవిష్యత్తు...

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తేనే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని టిడిపి మండలపార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెల మల విజయలక్ష్మి, టెక్కలి నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు పూజారి శైలజలు అన్నారు. వీరు ఆదివారం మండలం పొడుగుపాడు గ్రామంలో టీడీపీ, జనసేన నాయ కులు, కార్య కర్తలతో ఆయన ఆత్మీయసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా తెలుగుదేశం, జనసేన, బీజేపి ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలు సహకరించాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం తెలుగుదేశం, జనసేన, బీజేపి కూటమితో మనమంతా రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా కింజరాపు అచ్చెన్నాయుడుకు, ఎంపీగా కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సుమారు ఐదేళ్ళ జగన్ పాలనలో అన్నివర్గాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీసీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అందుకే టీడీపీ, జనసేన ప్రభుత్వం ఏర్పాటు కాగానే బీసీలకు రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని మన నాయకులు హామీని ఇచ్చారని వారు గుర్తుచేసారు. గ్రామంలో సమస్యలు తిష్టవేసి కూర్చున్నా పట్టించుకోని పరిస్థితుల్లో స్థానిక వైకాపా నాయకులు ఉన్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొండు లక్ష్మణరావు, సంబాళ శ్రీనివాస్, సాసుమంతు ఆనందరావు, బెండి అన్నపూర్ణ, సంబాళ్ళ శ్రీనువాస్, బాదాన రమణమ్మ, రత్నాల క్రిష్ణకుమారి, కర్రి అప్పారావు, హనుమంతు అప్పలరాజు, దేవాది సింహాద్రమ్మ, ఉప్పాడ జయరాం, పట్ట సింహాచలం, శిమ్మ నారాయణరావు, మొగి అచ్చెయ్యరెడ్డి, టెక్కలి నియోజకవర్గ తెలుగుయువత కార్యదర్శి కోట సంతు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దాసన్న వెంటే మేమంతా..

- మద్దతు ప్రకటించిన పచోరి కాలనీ మహిళలు .. పలువురు టీడీపీ సానుభూతిపరులు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - పోలాకి : రానున్న ఎన్నికల్లో దాసన్న వెంటే మేమంతా అంటూ పలువురు మహిళలు మద్దతు తెలిపారు. ఆదివారం మబగాం లో పచోరి కాలనీ మహిళలు అందరం సిద్దంగా ఉన్నామంటూ మద్దతు ప్రకటించారు. వైసిపి పాలనతో మేమంతా సంతోషం ఉన్నామని అత్యధిక మెజార్టీతో గెలిపించు కుంటామని స్పష్టం చేశారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మా పచోరీ కాలనీలో జరిగాయని, ఇల్లు పట్టాలు పోందామని.. జగనన్న పాలనలో మాకు మేలు జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలోఅధిక సంఖ్యలో మహిళలు యువకులు పాల్గొన్నారు. వైసీపీలో చేరిన టిడిపి సానుభూతి పరులు... ఈ సందర్భంగా పచోరి కాలనీలోని పలువురు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు వైసీపీలో చేరారు వీరిని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదర పూర్వంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు దండి జయప్రకాష్, దంత సుధ, కరపాటి ఈశ్వరరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతో మాదిగలది శాశ్వత బంధం

ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నారాయణరావు మాదిగ

విశాలాంధ్ర - ఆమదాలవలస : తెలుగుదేశం పార్టీతో మాదిగలది విడదీయరాని శాశ్వత బంధమని ఎమ్మార్పీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ లోపింటి నారాయణరావు మాదిగ అన్నారు. ఆదివారం గాజుల కొల్లివలసకు చెందిన 20 కుటుంబాలతో కూన రవి కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల అభివృద్ధికి మొదటినుండి నిలిచి పనిచేసిన పార్టీ తెలు గుదేశం అన్నారు. నరేంద్ర మోడీ నాయక త్వంలోని ఎన్డీఏ కు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. అందరం కలసికట్టుగా మద్దతు తెలుపు తున్నామని, కూటమి ఉమ్మడి అభ్యర్థి కూన రవికుమార్ ని విజ యపథం వైపు నడిపించేందుకు కృషి చేస్తా మని వివరించారు. వారి నాయకత్వంలో ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగు తామని తెలిపారు. కొల్లివలస లో ఇంటింటా ప్రచారం చేస్తామని అలాగే ఉమ్మడిగా అన్ని గ్రామాల్లో ప్రచార కార్యక్రమానికి చేయి చేయి కలుపుదామని వివరించారు. ఆయనతో పాటు మెట్టక్కి వలస, శ్రీహరిపురం కొల్లివలస గ్రామాలకు చెందిన మాదిగలు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో ఎమ్మెల్యే శాంతి ప్రచారం...

విశాలాంధ్ర - హిరమండలం : పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి ఆదివారం ఉదయం హిర మండలం మండలంలోని పెద్దగూడ పంచాయతీలోని గిరిజన గ్రామాలైన గేసరి గూడ, పెద్దగూడ, జొన్నోడు గూడ, బలద గూడ, పాండ్రమాను గూడ గిరిజన గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాల గిరిజనప్రజలు తో కలిసి వైస్సార్సీపీ ని గెలిపించాలని కోరారు. ఆదివారం సాయింత్రం మండలం లోని చొర్లంగి, తుంగతంపర గ్రామాల్లో ఎమ్మెల్యే శాంతి రెండో కుమారుడు ఓం శ్రీ కృష్ణ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తో కలిసి ఇంటి ంటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే గా తాను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మే నెల లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ ఎవి సురేష్, వైస్ ఎంపీపీ వి సావిత్రి చిన్నారావు, వైస్సార్సీపీ మండల కన్వీనర్ మీసాల రామకృష్ణ, గోడియా సుధీర్, మీసాల శంకర్, ధర్మాన దణ్ణజ్యారావు, కే రమేష్, సాధుబాబు, సచివాలయకన్వీనర్ లు, బూత్ ప్రెసిడెంట్ లు తదితరవైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

బగ్గు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - జలుమూరు/సారవకోట : ఎన్నికల ప్రచారంలో భాగంగా సారవకోట మండలం, అంగురు అడ్డపనస గ్రామంలో గడప - గడపకు సూపర్ సిక్స్ పథకాల వివరిస్తూ, కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించి, వైసీపీ పార్టీని వీడి టీడీపీలో చేరిన సుమారు 10 కుటుంబను పార్టీ కండువా వేసి ఉమ్మడి టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఆహ్వానించారు. ఈయనతోపాటు రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, పట్ట ఉమామహేశ్వర్ రావు, సర్పంచ్ ప్రతినిధి చీడి వెంకటరమణ, సాదు చిన్నికృష్ణం నాయుడు, సురవరపు తిరుపతి, మండల, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మేజర్ పంచాయతీలో సూపర్ సిక్స్ ప్రచారం

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి మేజర్ పంచాయతీ గొల్ల వీధి, రెడ్డిక వీధిలలో టిడిపి సూపర్ సిక్స్ కార్యక్రమం టెక్కలి టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర తెదేపా అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు టెక్కలి మండల తెదేపా నేతలు మండలంలో గల టెక్కలి మేజర్ పంచాయతీ రెడ్డిక వీధి, గొల్ల వీధి లో గల ప్రతీ కుటుంబాన్ని కలిసి తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అందరూ ఆశీర్వదించాలని మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని టెక్కలి మండల నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు, కోళ్ల లవకుమార్, మామిడి రాము, మట్ట పురుషోత్తం, సుందరమ్మా, జీరు వెంకట రెడ్డి, సోడుముడి శివ కిరణ్, కొనారి నారాయణ, కొనారి శంకర్, కొనారి మల్లేష్, జీరు రామిరెడ్డి, టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా యంగ్ స్టార్స్ అమరుల విగ్రహాలు ప్రతిష్ట

విశాలాంధ్ర - పొందూరు : పొందూరు గ్రామాభివృద్ధితో పాటు సామాజిక సేవలందించడంలో విశేష సామాజిక సేవా తాత్పరులు, యూత్ క్లబ్ వ్యవస్థాపకులు, పొందూరు పైడితల్లి అమ్మవారి ఆలయాభివృద్ధికి తోట్పడిన అమరులైన అనకాపల్లి అక్కలనాయుడు, పైడిపాటి రాంబాబు, ఆచంట విజయ కుమార్‌ల విగ్రహాలు ఘనంగా వేదం పండితుల మంత్రోచారణాల మధ్య వైభవంగా ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వ్యక్తులు మాట్లాడారు. క్లబ్ ఫౌండర్, మాజీ జిల్లా యువజన సంఘాల సంయుక్త కార్యదర్శి కాళ్లకూరి శాంతారాం మాట్లాడుతూ యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ ఆశయాల సాధన కోసం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. 15 ఏళ్లగా నిరక్ష రాష్యులకు అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు రాత్రి పాఠశాల నిర్వాహించి జనచైతాన్ని అందించిన

స్ఫూర్తి దాతలు అన్నారు. మద్య నిషేధం పై శాంతియుత సామరస్య పోరు బాటలో ప్రదర్శనలు ర్యాలీల ద్వారా చైతన్యాన్ని అందించిన స్ఫూర్తిదాతలే ఈ అమరులని వీరి ఆశయ సాధనకు నేటి తరం యువత సంఘ సేవ దృక్పథంతో పని చేయాలన్నారు. జానపద సంస్కృతిక కళారూపంలో ప్రజలకు కళ్ళకు కనిపించేలా నేటి సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమలపై వెలికి తీసి ప్రజలను చైతన్య పరచడంలో వీరంతా అజేయులే నన్నారు. ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించడానికి క్యాంపు కార్యాలయాలు నిర్వ హించడం, అగ్ని బాధితులకు, తుఫాను బాధితులకుతనదైన శైలిలో ఆపదలో ఉన్నటువంటి ప్రజానికానికి ఆదుకున్న తీరును మరువ లేమన్నారు. యువకులకు క్రీడల పై ప్రోత్సహిస్తూ, విద్యార్థులకు పోటీ తత్వాన్ని ఏర్పాటు చేసి అనగారిన వర్గాల్లో మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి విద్యా రంగాలలో ఆణిముత్యాలుగా తయారు చేసిన ఈ అమరులు ఎప్పుడూ అజేయంగా నిల వాలని కోరారు. ముందుగా గ్రామ పెద్దలు మేధావి వర్గాలు యువజన సంఘాల ప్రతినిధులు విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బసవ ఆనందబాబు, దండ సూరిబాబు, గుడ్ల చంద్ర శేఖర రావు, గోవిందరావు, కోరుకొండ విజయ్ కుమార్, అనకాపల్లి రామారావు, సురాల వెంకటరావు, యూత్ క్లబ్ అధ్యక్షులు మన్యాన వెంకటరావు, పైడితల్లమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అనకాపల్లి శివకుమార్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

వైకాపా నేతలతో ఎంపీ అభ్యర్థి సమావేశం

విశాలాంధ్ర - సోంపేట : వైసీపీ ఎంపీ అభ్యర్థి పేడాడ తిలక్ ఆదివారం సోంపేట మండలానికి చెందిన ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసుతో పాటు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పార్టీ నేతలతో సోంపేటలో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా రాబోవు ఎన్నికలకు సంబం ధించి పార్టీపరంగా చేపట్టాల్సిన వ్యూహాలు, ఎన్నికల ప్రచారం, తదితర అంశాలపై ఆయన మాట్లాడారు. మెజార్టీ లక్ష్యంగా ప్రతి గ్రామాన్ని పార్టీ నేతలందరూ ఐక్యతగా చైతన్యపర్చాలని కోరారు. ముఖ్యమంత్రి జగనన్న పరిపాలన ద్వారా అన్ని వర్గాలకు మేలు జరిగిందని అన్నారు. అన్ని వర్గాలను సంఘటిత పరుస్తూ ఎన్నికల్లో భారీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీపీతో పాటు ప్రజాప్రతినిధులను సన్మానించి సిఎం జగన్ చిత్రపటాలను బహుకరించారు.

రూ 1.95 లక్షలు పట్టుకున్న ఎన్నికల స్క్వాడ్

విశాలాంధ్ర - పొందూరు : మండలం రాపాక చెకోపోస్టు వద్ద శనివారం రాత్రి నరసన్నపేట కు చెందిన ఎల్ నగేష్ అనే వ్యాపారి వద్ద ఎన్నికల స్క్వాడ్ సిబ్బంది రూ.1.95 లక్షలు నగదును స్వాదీనం చేసుకున్నారు. నరసన్నపేట నుంచి రాజాం కారులో వెళుతుండగా ఎన్నికల స్క్వాడ్ తనిఖీ చేయగా లెక్కచూపని నగదును గుర్తించారు. నగేష్ తో పాటు నగదును. కారును స్థానిక పోలీస్టేషన్లో అప్పగించారు. ఎస్సై వై. రవికుమార్ కేసు నమోదు చేస్తారు.

విశాలాంధ్ర
పేజి : 2
శ్రీకాకుళం
సోమవారం 25, మార్చి 2024

వైసీపీతోనే రాష్ట్రం సస్యశ్యామలం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వై.సి.పి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకున్నప్పటి నుండి అన్ని విధాలుగా అభివృద్ధి జరిపిస్తున్నారని ఆ పార్టీ అభ్యర్థిని పిరియా విజయ అన్నారు. ఆదివారం మండల ంలో మశాఖపురం గ్రామంలో ఎమ్పీపీ బోర పుష్ప, జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎమ్పీపీ దున్న గురుమూర్తి తదితరులతో కలిసి పర్యటించి అక్కడి మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రస్తుతం సంక్షేమ పథకాల అమలులో మొదటి స్థానంలో ఉన్నామని, వై.సి.పి అభ్యర్థులను గెలిపిస్తేనే రాష్ట్రం సస్య శ్యామలంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర రాము, రాంపత్ని చిట్టిబాబు, వై.సి.పి మండల పార్టీ అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్, జే.సి.ఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తం, కారింగి మోహన్ రావు, ఉప్పడ రాజు, చాట్ల తులసిదాస్, దక్కత నూకయ్య, కాళ్ళ సత్యం, తిప్పన నాగరాజు, కాళ్ళ మనోజ్, సాడి గురుమూర్తి తదితర పార్టీ ముఖ్యులు పాల్గొన్నారు.

పాతపట్నం అభ్యర్థిని మార్చండి..లేకుంటే ఇండిపెండెంట్‌గా పోటీచేస్తా

టీడీపీ అధిస్టానికి కలమట డెడ్ల లైన్ . .

విశాలాంధ్ర - కొత్తూరు : తనకు నమ్మించి జిల్లా పార్టీ పెద్దలు మోసం చేశారు. ఒక మోసగాడుకి పార్టీ టిక్కెట్ ఇవ్వడం తన తో పాటు పార్టీ క్యాడర్ అంతా వ్యతిరేకిస్తుంది వారం లోగా ఆ అభ్యర్థిని మార్చి తనకు టికెట్ ఇవ్వకుంటే రానున్న ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి అసెంబ్లీలో అడుగు పెడతా నని పాత పట్నం టీడీపీ టికెట్ ఆశించ భంగపడిన మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ మూర్తి అన్నారు ఆదివారం నివగాంలో క్యేంపు ప్రాంతం లో తన (పార్టీ) అనుచరులు, కార్య కర్తలతో కలమట సమావేశమైనారు ఐదేళ్లు నియోజిక వర్గంలో పార్టీ ఇచ్చిన ఆదేశాలు మేరకు అన్ని కార్యక్రమాలు ప్రజలు మధ్యకు తీసుకెళ్లామని అన్నారు తనతో పాటు తన కుమార్డు సాగర్ కూడా నియోజిక వర్గం లో టిడిపి పటిస్టానికి పాటుపడ్డారు అని అన్నారు తనకు మాట మాత్రం ఇప్పటి వరకు జిల్లా పెద్దలు గానీ అధిష్ఠానం పెద్దలు గానీ ఫోన్ చేసి టికెట్ మార్చిన విషయం చెప్పలేదు అని కలమట ఆవేదన చెందారు. ఐదు దశాబ్దాలు పైగా తమ కలమట కుటుంబం రాజకీయు ల్లో ఉంది మేమిటో ప్రజ లకు తెలుసు అని అన్నారు క్యాడర్ తనను ఈ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చెయ్యాలి అని వత్తిడి చేస్తుంది అని కలమాట అన్నారు వారం రోజుల్లో పాతపట్నం టీడీపీ టిక్కెట్ విషయం లో పార్టీ పెద్దలు పునరాలోచన చేసి తన కు టికెట్ ఇవ్వాలని టీడీపీ అధి స్టానం ను కోరారు ఒక వేళ ఇదే పరిస్థితి ఉంటే పాత పట్నం లో రానున్న ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసి ప్రజల అభిమానం తో ఎమ్మెల్యే గా విజయం సాధి స్తాను అని కలమట వెంకట రమణమూర్తి అన్నా రు. ఈ సమావేశానికి కల మాట వర్గీయులు పెద్ద యెత్తున హాజరు అయినారు.

ఐ.పి.ఎల్ క్రికెట్ ప్రారంభోత్సవంలో 'శ్రీ కూచిపూడి నృత్య విద్యాలయ' కళాకారులు

విశాలాంధ్ర - నరసన్నపేట : చెన్నైలో ఈనెల 22వ తేదీ నాడు చిదంబరం క్రికెట్ స్టేడియంలో ప్రారంభమైన ఐ.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పట్టణానికి చెందిన శ్రీ కూచిపూడి నృత్య విద్యాలయానికి చెందిన కళా కారిణులు ప్రతిభ కనబర్చారు. ఈ సంధర్భంగా స్థానిక బండివీధిలో శ్రీ కూచిపూడి నృత్య విద్యాలయ మాస్టర్, కీర్తి ప్రియ విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్‌లో నరసన్నపేట పట్టణానికి చెందిన మా కళాకారిణులకు అవకాశం రావటం మా అదృష్టమని, దేశ, విదేశాల నుండి వచ్చిన ప్రముఖులు, క్రీడాకారులు, సటీనటులు, వ్యాపారుల సమక్షంలో కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి, పలువురు మెప్పు పొందిన కళాకారిణులందరికీ అభినందనలు తెలిపారు. అలాగే ఈ అవకాశాన్ని కల్పించిన ఐ.పి.ఎల్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు కీర్తిప్రియ తెలియచేశారు. ఈ నృత్య ప్రదర్శనలో నరసన్నపేట పట్టణానికి చెందిన నృత్య కళాకారిణులు, కె.శ్రీలక్ష్మి, జి.కావ్యశ్రీ, వి.గ్రీష్మ, ఎస్.అనిత, ఏ.లావణ్య, జి.స్రవంతి, బి.గీత, కె.లక్ష్మి భవానీ, ఆర్.హిమబిందు, జి.అపర్ణ పాల్గొన్నారని తెలిపారు.

భగత్‌సింగ్ ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలి

విశాలాంధ్ర - పలాస : భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖదేవుల ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలని దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం రాష్ట్ర నాయకులు సాలిన వీరాస్వామి అన్నారు. ఆదివారం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మాకన్నపల్లిలో భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖదేవుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి వర్ధంతి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 23 నుంచి వారం రోజులు సంస్మరణ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం మాకన్నపల్లి నుంచి బొడ్డపాడు వరకు ర్యాలీ నిర్వహించి బొడ్డపాడు అమరవీరుల మందిరంలో సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీ నాయకులు దున్న గోవిందరావు, వేమన్న అజయ్‌కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో భగత్ సింగ్, రాజుగురు సుఖదేవుల త్యాగాలు వాళ్ల సిద్దాంతాలు, వాళ్ల ఆకాంక్షలు గురించి వివరించారు. అనాడే భగత్‌సింగ్ మత పాసిజం గురించి మాట్లాడారని అన్నారు. దేశంలో జరుగుతున్న అన్ని హింసలకు వ్యతిరేకంగా పౌర ప్రజాస్వామ్యంకు హక్కులు వల్ల అందరికీ వ్యతిరేకంగా కలిసి పోరాడాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. హిందు బ్రాహ్మణీయ భావజాలానికి వ్యతిరేకంగా పాసిజానికి వ్యతిరేకంగా శక్తియులకు వ్యతిరేకంగా గొంతు విప్పాల్సిన అవసముందన్నని అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ప్రజాకళా మండలి ఉత్తరాంధ్ర మహిళా సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పట్టపగలే విద్యుత్ వెలుగులు

విశాలాంధ్ర - నందిగాం : మండలంలో పలు గ్రామాల్లో పట్టపగలే విద్యుత్ వెలుగులు కనిపించాయి. లట్టిగాం జగనన్న కాలనీలో, పెంటురు గ్రామం లో శివరాంపురం పంచాయతీ శివరాంపురం గ్రామాలలో పట్టపగలే నిరంతరం వెలుగుతున్న విద్యుత్ దీపాలు పలువురు చూపరులకి ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారన్నది తేటతెల్లమవుతుంది. ఇలాంటి వాటిపై అధికారులు దృష్టి సారించకపోవడం గమనార్హం. ఇలాంటి పరిణామాల వలన ప్రభుత్వానికి నష్టం వాటిల్లడంతో బిల్లుల రూపంలో ప్రజలపై భారాలు వేస్తారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ వృధాగా పోకూడదని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ కింద స్థాయి అధికారులు దృష్టి సారించకపోవడంతో ఒకరకంగా ప్రభుత్వానికి నష్టం చేకూరడం తప్పదని పలువురు ఆక్షేపిస్తున్నారు. ఈ విషయంపై లైనింగ్ ఇన్స్పెక్టర్ కృష్ణారావును సంప్రదించగా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

స్నేహితురాలికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : చిన్ననాటి సహ విద్యార్థిని క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుసుకున్న స్నేహితులు ఆమె వైద్యానికి సహాయాన్ని అందించారు. ఏ.యు.పి స్కూల్ 1986లో 7వ తరగతి సహవిద్యార్థిని డబ్బిరు పుణ్యావతి ఇటీవల క్యాన్సర్ బారిన పడటంతో ఆదివారం ఆమెను పరామర్శించిన స్నేహితులు దక్కత గోపి, శ్రీను, వెంకటరమణ, జయ, జనా, యోగి తదితరలు 20 వేల రూపాయలను అందజేసారు. భవిష్యత్‌లో కూడా తాము అండగా ఉంటామని తెలిపారు.

శాఖ గ్రంథాలయంలో 'చదవడం మా కిష్టం'

విశాలాంధ్ర - జలుమూరు/సారవకోట : విద్యార్థులు తాము చదువుతున్న పాఠ్యాంశాలను చదవడం ద్వారా జ్ఞాపకం ఉంచుకోవడం జరుగుతుందని సారవకోట శాఖా గ్రంథాలయం అధికారిని సాయమ్మ అన్నారు. సారవకోట గ్రంథాలయంలో ఆదివారం చదవడం నాకిష్టం అనే కార్యక్రమాన్ని విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదవటం వలన పది సార్లు వ్రాసిన అంత ఫలితం ఉంటుందని వివరించారు. అంతేకాకుండా వేగంగా అర్థం చేసుకొని జ్ఞాపకం ఉంచుకోవచ్చని తెలిపారు.

సామాజిక సేవలో విధ్యార్థులు ముందుండాలి

ఎల్వీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రసాదరావు

విశాలాంధ్ర - నరసన్నపేట : సామాజిక సేవలో విధ్యార్థులు ముందుండాలని ఎల్వీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఎం.ప్రసాదరావు అన్నారు. గత వారం రోజుల నుండి మండలంలో సత్యవరం గ్రామంలో ఎల్వీఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన విధ్యార్థులు నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్ శిబిరం ఆదివారంతో ముగిసింది. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్, ప్రసాదరావు మాట్లాడుతూ చదువుతో పాటు విధ్యార్థులు సామాజిక సేవ పట్ల మక్కువ చూపించాలని, సమాజంలో జరిగే మంచి, చెడ్డలను బ్యారేజు వేసుకొని, సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలన్నారు. వారం రోజుల పాటు గ్రామంలో విధ్యార్థులు చేసిన పలు సామాజిక సేవల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పివో, పాగోటి మోహనరావు, అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

కొత్తూరు పార్టీ పెద్దలను కలసిన టీడీపీ అభ్యర్థి ఎంజీఆర్

మొఖం చాటేసిన మాజీ ఎమ్మెల్యే కలమట

విశాలాంధ్ర - కొత్తూరు : పాత పట్నం టీడీపీ అభ్యర్థి మామిడి గోవిందా రావు ఆదివారం కొత్తూరు మండలం మాతల, కుంటీ బద్ర, మదనాపురం గ్రామల్లో అభ్యర్థి గా తొలి సారి పర్యటించారు ముందుగా తొలుత మాజీ ఎమ్మెల్యే కల మాట వెంక ట రమణ మూర్తి ఇంటి కి వెళ్ళారు. ఇంటిలో ప్రవేశం కు ముందే రమన కుమార్డు కలమట సాగర్ ఎంజీఆర్ కు అడ్డుపడి పార్టీ మాకు అన్యాయం చేసింది మా నాన్న గారు మీకు కలవడానికి ఇష్టపడడం లేదు దయవుంచి వెల్లండి అని ఎంజీఆర్ తో అన్నారు ఇక చేసేది లేక అక్కడ నుండి ఆయన వెనుతిరిగారు అనంతరం కుంటి బద్ర, మదానాపురం,గ్రామాల్లో పర్యటించారు అక్కడ టీడీపీ పెద్దలు టీడీపీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ అగ్గతమూడి బై రాగి నాయుడు, మాజీ సర్పంచ్ ఏ.మాధవ్ రావు ను కలిసి తన గెలుపు నకు సహకరించాలని టీడీపీ అభ్యర్థి మామిడి గోవిందా రావు కోరారు. ఈ తొలి పర్యాట నలో ఎంజీఆర్ వెంట కాన్యాయి లో పలువురు నాయకులున్నారు.

మన్సిపల్ అభివృద్ధి నిరోధకులు మామ అల్లుళ్ళు

- స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ

విశాలాంధ్ర - ఆమదాలవలస : మున్సిపాలిటీ అభివృద్ధి నిరోధకులు మామ అల్లుళ్లే అని స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ అన్నారు. ఆదివారం పురపాలక సంఘం లోని రెండో వార్డు పరిధిలోని కృష్ణా పురం లో ఇంటింట ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపా లక సంఘం పాలకవర్గం గడువు ముగిసి నప్పటికి గడచిన 5 సంవత్సరాల నుండి ఎన్నికలు జరగ నివ్వకుండా ఇరు పార్టీలకు చెందిన మామ అల్లుళ్ళు అడ్డు కొన్నారని దుయ్యబట్టారు. ఇద్దరు ఒక పథకం ప్రకారం పురపాలక సంఘం ఎన్నికలు జరగకుండా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో పిల్ వేసి కాలం వెళ్ళదీసి అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ప్రజలను అభివృద్ధికి దూరం చేసి ప్రజా ధనాన్ని దుర్విని యోగం చేశారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలందరూ వారి స్నేహ బంధాన్ని గమనించి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ ఎన్నికలలో తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికై పాటు పడతానని తెలిపారు. వైకుంఠ రావు, కూన గోపి, సాయికుమార్, సూర్యారావు, ప్రసాద్, అప్పలనాయుడు, పాపారావు, శ్రీను, నేతాజీ, రాజశేఖర్, చందు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ మాఫియాపై సమగ్ర విచారణ చేపట్టాలి

బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు : రాష్ట్రంలో డ్రగ్ మాఫియా కొనసాగుతుందని దీనిపై సి.బి.ఐ సమగ్ర విచారణ చేపట్టాలని నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి డిమాండ్ చేశారు. సారవకోట మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం మాట్లాడుతూ డ్రగ్ మాఫియా మూలాలు వైసీపీతోనే ముడిపడి ఉన్నాయనే విషయం తేట తెల్లం అయిందని వివరించారు. డ్రగ్స్ అమ్మకాలకు మన రాష్ట్రమే మూలం కావడం దురదృష్టం అన్నారు.

బడుగులను బలి తీసుకోవడమేనా వైసీపీ సామాజిక న్యాయం

టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : సామాజిక న్యాయం అంటే వైసీపీ పాలనలో బడుగులను బలి తీసుకోవడమేనా అని జిల్లా టిడిపి అధ్యక్షులు, ఆమదాలవలస ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ ప్రశ్నించారు. ఆదివారం మెట్టక్కి వలస, పంతులు పేట, పుట్ట వీధి, ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాల్లో ఇంటింటా సూపర్ సిక్స్ పథకాలను వివరించి రానున్న ఎన్నికల్లో మద్దతు కోరారు. బడుగు బలహీన వర్గాల ఆస్తులకు రక్షణ లేదన్న విషయం చేనేత కుటుంబం బలవన్ మరణంతో మరొకసారి రుజువైందని విమర్శించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలోని చేనేత కుటుంబం ఆత్మహత్య చేసుకుందంటే దీనికి జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. వైసీపీ నేతల భూకబ్జాలకు నిండు కుటుంబం బలైపోయిందని ఆవేదన చెందారు. ఉమ్మడి మేనిఫెస్టోతో ప్రజలకు సామాన్య బడుగు బలహీన వర్గాల వారి హార్దిక అభ్యున్నతికి దోహదపడుతుందని తెలిపారు. వైసీపీ అధికారం చేపట్టిన నాటి నుంచి బీసీలను టార్గెట్ చేసి మరీ వేధిస్తున్నారని దుయ్యబట్టారు. బీసీల ఆస్తులు దిగమింగి వారిని అంత మొందించడమే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల వారు జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్ప దం ఖాయమని తెలిపారు. ఇకనైనా బీసీలపై ధమనకాండనాపి కఠిన చర్యలు తీసుకోవాల ని కోరారు. బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ లు ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికతో ప్రచా రాన్ని నిర్వహిస్తున్నట్టు స్పష్టం చేశారు. వైసిపి దురాగతాలను అవినీతి అక్రమాలను ప్రజల కు వివరిస్తామని తెలిపారు. ముందుగా మెట్టక్కివలస పంతులుపేట గ్రామాల నుంచి సుమారు 60 కుటుంబాలు పార్టీ కండువా కప్పుకున్నాయి. వైసీపీలో వారికి జరిగిన అన్యాయాలను రవికుమార్ కు వివరించి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారిని సాదరం గా పార్టీలోకి రవికుమార్ కండువా వేసి ఆహ్వానించారు. బిజెపి, జనసేన ప్రతినిధులు సురపు నాయుడు, రామ్మోహన్ రావు అప్పా రావు, మురళీధర్ రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపీని ఆదరించండి

- ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు సత్యరాజు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైసీపీని ఆదరించాలని మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరావు, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలం సౌడాం పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రతిపక్ష పార్టీలైన టిడిపి, బిజెపి,జనసేన ప్రజల ముందుకు మోసపూరిత హామీలతో వస్తున్నారని వారిని నమ్మి మోసపోవద్దని సూచించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుండి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుండి పొందిన లబ్దిని వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంలో లబ్ది పొందిన కుటుంబాలు వైయస్ జగనన్నను మరువద్దని సూచించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంత మేరకు అమలు చేశాడో ఒకసారి ఆలోచించుకోవాలని పేర్కొన్నారు. మరో మారు మోసపూరిత హామీలతో ప్రజల వద్దకు వస్తున్నాడని ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, ఎంపీగా పేరాడ తిలక్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సచివాలయ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు కవిటి రామరాజు, మెట్ట సింహాచలం, గురువెల్లి కేశవరావు, బగాది దివాకర్, పూజారి లక్ష్మణరావు, బమ్మిడి గణపతి, పేడాడ వెంకటరావు, సుంకరి జనార్ధనరావు, కాళ్ళ సంజీవరావు, బొడ్డు చెంచులు, సింగుపురం వినోద్, సంపతిరావు వెంకటరమణ, నేతింటి సింహాచలం, గొద్దు చిరంజీవి, హనుమంతు గోవింద్, హనుమంతు దాలయ్య, బమ్మిడి శ్రీరామ్మూర్తి, పంగ చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

తెదేపా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చంనాయుడు, శ్రీకాకుళం ఎంపి అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సంత బొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న అన్నారు. ఆదివారం సంతబొమ్మాళి మండలం జగన్నాధపురం గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో ఎంపీ, ఎమ్మెల్యే మన నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారని, రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఐకమత్యంగా సైనికుల్లా పనిచేసే ఇద్దరినీ గెలిపించి చంద్రబాబు నాయుడుకు బహు బహుమతిగా ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంటింటికి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, సూరాడ భీమారావు, పుక్కళ్ళ శ్రీనివాసరావు, సూరాడ ధనరాజు, వారాధి చంటి, సురాడ రాయుడు, కూచెట్టి కాంతారావు, బెండి అరుణ్ కుమార్, కూచెట్టి భాను ప్రకాష్, ఎన్ని గౌరీ నాయుడు, పంగ నాయుడు, తంగి రమణ ధూపాన వెంకటరమణారెడ్డి, శవ్వాన ప్రసాదరావు, పిట్ట రాజులు తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మండల వైకాపా అధ్యక్షుడుగా సతీష్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం వైకాపా పార్టీ మండల అధ్యక్షుడిగా కోత సతీష్ నియామకమైనట్లు తెలిపారు. ఈ మేరకు మండలంలో ఉన్న సర్పంచులు, ఎంపీటీసీలు వైకాపా నాయకులతో ఎమ్మెల్సీ, టెక్కలి నియోజక వర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అధ్యక్షులుగా నియామకమైన సతీష్ కు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు సాల్వతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో సత్తా చాటండి

విజేతలుగా తిరిగిరండి...ఫెన్సింగ్ క్రీడాకారుల జిల్లా అధ్యక్షుడు బలభద్రుని రాజా



విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రాజమండిలోని జి.ఎస్.ఎల్ .మెడికల్ కళాశాల వేదికగా ఈ నెల 25 నుంచి 28 వరకూ మూడు రోజుల పాటు జరుగనున్నజాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో జిల్లా నుంచి పాల్గొంటున్న క్రీడాకారులు సత్తా చాటాలని శ్రీకాకుళం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బలభద్రుని సురేష్ కుమార్ (రాజా) పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నుంచి జాతీయ స్థాయి పోటీలకి బయలు దేరిన క్రీడాకారులను ఆయన ఆదివారం స్థానిక టౌన్ హాల్ వద్ద అభినందించారు. విజయనగరంలో గత ఏడాది డిసెంబర్ 8 నుంచి 10 వరకు జరిగిన అండర్ -14 విభాగం 10వ సబ్ జూనియర్ పోటీలలో జిల్లాకి చెందిన ఫెన్సింగ్ క్రీడాకారులు ఎన్.వెంకట సూర్య(ఫాయిల్),ఎస్.గాయత్రి (ఫాయిల్)లు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీకి ఎంపికయ్యారు. జాతీయ పోటీలలో పాల్గొనేందుకు వెళ్తున్న వారిద్దరిని జిల్లా అధ్యక్షుడు రాజా ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఫెన్సింగ్ పోటీలలో సత్తా చాటి శ్రీకాకుళం జిల్లా పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని క్రీడాకారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఫెన్సింగ్ కోచ్ జోగిపాటి వంశీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : పిన్నింటిపేట 33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ చేపడుతున్నందున, ఈ నెల 25 న బోరుభద్ర సబ్‌స్టేషన్ నుంచి సరఫరా గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఈ ఈ .ఈశ్వరరావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మెయింటినెన్స్ వర్క్ అవుతుండడం వల్ల విద్యుత్ సరఫరా నిలుపుదలవుతుందని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని ఆయన కోరారు.